

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 130 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 16 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

# టెండర్స్ పిలవండి



- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని
- ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశం
- ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలి
- గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలి
- వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ అధికారం సర్పంచ్‌లకే అప్పగించాలి

హైదరాబాద్

వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశం చేశారు. వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ అధికారం సర్పంచ్‌లకే అప్పగించాలని.. ఎంపీడీఓ స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, అలాగే ప్రతి పోల్ సర్వే చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ఈ సమావేశానికి - మిగతా3లో



## చట్టవిరుద్ధంగా ఉంటే.. ‘ఎస్ఐఆర్’ను రద్దు చేస్తాం

- ఈసీకి ‘సుప్రీం’ హెచ్చరిక
- రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నాం
- ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేం
- అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తాం

## కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూత

- కేసీఆర్‌కు, మీకు తేడా ఏముంది?
- ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లని చంకలు గుద్దుకున్నారు కదా?
- మీ నిర్వాకంవల్లే 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైన కన్పిస్తలేదా?
- ఆనాడు చెక్కులిచ్చి బౌన్స్ చేసి ప్రజలను పిచ్చోళ్లను చేశారు
- మీరు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నారే తప్ప పైసలియ్యడం లేదు
- మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీలకు వేల కోట్లు ఖర్చు పెడతారు
- పేద విద్యార్థుల కోసం 8 వేల కోట్లు ఖర్చు చేయలేరా
- తుపాకీ ఆర్మీ, పోలీసుల చేతుల్లోనే ఉండాల్సిందే
- తుపాకీ చేతపట్టి చర్చలు జరపాలంటే భయపడే పిరికి ప్రభుత్వం మోదీది కాదు
- వచ్చే మార్చి నాటికి మావోయిస్టులను నిర్మూలించి తీరుతాం
- యూరియాపై రైతుల గోస ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే
- ప్రణాళిక లేకుండా చేయడంవల్లే ఈ దుస్థితి
- బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చేష్టలుడిగి చూస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోం

హైదరాబాద్



ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల - మిగతా3లో

### ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల

## బంద్‌కు భాజపా మద్దతు: రామచందర్‌రావు



హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రైవేటు కళాశాలల యాజమాన్యా లు చేపట్టిన బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ప్రైవేటు కళాశాలలకు ఉందని చెప్పారు. విద్యావ్యవస్థను గత ప్రభుత్వం చెడగొట్టిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వమైనా యాజమాన్యాలతో చర్చించి వారికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. విద్యపై ప్రభుత్వ వైఖరిని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు.



## కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- రేవంత్ పాలనలో హైదరాబాద్‌లో పెరిగిన క్రైమ్ రేట్
- జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవ్వాలి
- జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

# నవంబర్‌లో లోకల్ ఎన్నికలు

- జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు
- అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ ప్రారంభంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను షెడ్యూల్
- గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించడానికి గతంలో నిర్ణయించిన సెప్టెంబర్ 30 గడువును పొడిగించాలని కోరుతూ ప్రభుత్వం వచ్చే వారం హైకోర్టును ఆశ్రయించడానికి ప్రయత్నాలు




హైదరాబాద్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని అందరూ భావిస్తున్నారు. భారత ఎన్నికల సంఘం బీహార్ రాష్ట్ర ఎన్నికలతో పాటు అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ ప్రారంభంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను షెడ్యూల్ చేస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. దీంతో నవంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించడానికి గతంలో - మిగతా3లో

### దేశంలోని చొరబాటుదారులను

## వెనక్కి పంపుతాం

- రాష్ట్రీయ జనతా దళ్ కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయి
- ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైంది
- బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయి
- సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారు



## అమెరికా చెప్పినట్టు చేస్తే ప్రతిచర్యలు తప్పవు.. చైనా స్ట్రాంగ్ వార్నింగ్

## హిందూమతంలో సమానత్వం ఉంటే వేరే మతంలోకి ఎందుకు మారుతారు?

- కర్ణాటక సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు
- హిందూ మతంలో సమానత్వం ఉంటే మరో మతంలోకి మారడమనేది ఉండదు
- ప్రజలను మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయి





## త్వరలో ట్రేడ్‌డీల్ కుదరనుందా?

- భారత్‌కు రానున్న అమెరికా ప్రతినిధి
- భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే
- అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది.
- రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే.

# ప్రపంచ పేదరిక నిర్మూల కోసం యాష్ ముఫారే కృషి





**ఐటి కంపెనీతో ప్రపంచనికి ఇంటర్నెట్ యాప్,ల ద్వారా నూతన టెక్నాలజీ అందించడానికి కృషి.**

**ఘనంగా యాష్ ముఫారే జన్మదిన వేడుకలు..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్15(సూర్యరేఖ)** యాష్ ముఫారే జన్మదిన వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ ప్రేమావతిపేట్ లో ఘనంగా నిర్వహించారు.ముందుగా యాష్ జన్మదినం సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ ఐటి కంపెనీ తో ప్రపంచనికి ఇంటర్నెట్ యాప్ ల ద్వారా నూతన టెక్నాలజీ అందించడంమే ధ్యేయంగా అమెరికా ఆక్స్ఫర్డ్ యూని వర్సిటీ గోల్డ్ మెడలిస్ట్, అష్ ముపారే కృషి చేస్తున్నారని,యాష్ ముపారే అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేస్తామని వారు కొనియాడారు.ఈ జన్మదిన వేడుకలలో ప్రతినిధులు హనుమంత్ నాయక్ నాగస్వామి ఏ.అశోక్ సి.నర్సింహా ఎం. బాలయ్య ఫ్రాన్సిస్ సి.యాదయ్య బి,బాలకృష్ణ, రాజురెడ్డి బాలరాజు వి.శ్రీవివాస్.ఎం.నాని, కుమార్ రాము యాహియ బెంజిమిన్ నవీన్, ముకదాస్ జొబు నర్సింహారావు గోపాల్,తదితరులు ఉన్నారు.

# 'ఆ పప్పులు ఉడకవు.. శభాష్ భారత్'



రష్యా చమురు, ఆయుధ కొనుగోళ్ల విషయంలో భారత్‌పై ట్రంప్ కోపం ఇంకా చల్లారినట్లు కనిపించడం లేదు. ఈ క్రమంలో ఈయూ, జీ7, నాటో సహా పలు దేశాలపైనా ఆయన ఒత్తిడి చేస్తుండడం చూస్తున్నాం. అమెరికాలాగే ఆ దేశాలకు భారతీయ వస్తువులపై సుంకాల మోత మోగించాలంటూ సూచిస్తున్నారాయన. అయితే ఈ విషయంలో ఆయనకు చేదు అనుభవమే ఎదురవుతోంది!. తాజాగా ఈ పరిణామంపై రష్యా స్పందించింది. భారత్‌తో తమ సంబంధాలు స్థిరంగా కొనసాగుతున్నాయని.. ఇరు దేశాల సంబంధాలను దెబ్బ తీయాలనే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో అమెరికాకు మెత్తగా మొట్టికాయలు వేసింది. "ఇండియా-రష్యా సంబంధాలు స్థిరంగా, ధైర్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈ బంధాన్ని భంగం చేయాలనే ప్రయత్నాలు విఫలం కాక తప్పదు. అమెరికా, నాటో దేశాల ఒత్తిడిని ఎదుర్కొంటూ రష్యా చమురు కొనుగోలు కొనసాగిస్తున్నందుకు ఇండియాను అభినందించాల్సిందే. బాహ్య బెదిరింపులు, విమర్శలు ఉన్నా, ఇండియా తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తుండటం గమనార్హం అని రష్యా విదేశాంగ శాఖ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రకటనలో పేర్కొంది. ఇండియా వైఖరి.. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇండియా-రష్యా స్నేహబంధం స్ఫూర్తి, సంప్రదాయాలపై ఆధారపడి ఉంది. ఇది అంతర్జాతీయ వ్యవహారాల్లో వ్యూహాత్మక స్వయం ఇండియా నిర్ణయాన్ని ప్రతిబింబిస్తోంది. ఇరు దేశాలు మిలిటరీ ఉత్పత్తులు, అంతరిక్ష మిషన్లు, అణు శక్తి, రష్యన్ చమురు పరిశోధనలో భారత పెట్టుబడులు వంటి రంగాల్లో పనిచేస్తున్నాయి. నూతన చెల్లింపు వ్యవస్థలు, జాతీయ కరెన్సీల వినియోగం, పరస్పర రవాణా మార్గాల అభివృద్ధి వంటి అంశాల్లో కూడా సహకారం కొనసాగుతోంది అని పేర్కొంది.

ఇదిలా ఉంటే.. ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం భారత ఉత్పత్తులపై తొలుత 25% ప్రతీకార సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. అటుపై రష్యా చమురు, రక్షణ సామాగ్రి కొనుగోళ్ల నేపథ్యంతో పెనాల్టీ కింద మరో 25% శాతం విధించారు. ఈ టారిఫ్‌లను భారత్ అన్యాయంగా పేర్కొంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం జాతీయ ప్రయోజనాల, మార్కెట్ అవసరాల ఆధారంగా జరుగుతోందని భారత్ స్పష్టం చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో.. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. రష్యా భారత్ ఆర్థిక వ్యవస్థలు డెడ్.. వాటి గురించి పట్టించుకోవాల్సిన అవసరం తనకు లేదంటూ సంచలన కామెంట్ చేశారు. అయినప్పటికీ.. అమెరికా ఒత్తిడికి తలవంచే ప్రసక్తే లేదని, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే హక్కు తమ దేశానికి ఉందని భారత్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగానే ఉక్రెయిన్ శాంతి చర్చల్లో భాగంగా అలస్కాలో పుతిన్‌తో భేటీ తర్వాత ట్రంప్ స్వరం కాస్త తగ్గింది. ఉక్రెయిన్ డీల్ కుదిరితే భారత సుంకాల విషయంలో ఆలోచన చేయొచ్చని అన్నారాయన. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరాలంటే.. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై రాయితీలు ఇవ్వలేమని కుండబద్దలు కొట్టేసింది. ఈ క్రమంలో.. ఈ రంగాలను రెడ్ లైన్స్‌గా అభివర్ణించింది. మరోవైపు.. ఎగుమతిదారులపై ప్రభావం తగ్గించేందుకు భారత ప్రభుత్వం ఆర్థిక మద్దతు ప్యాకేజీలు ప్రకటించే అవకాశముందనే విశ్లేషణ నడిచింది. ఈలోపు ట్రంప్-మోదీల పరస్పర సోషల్ మీడియా సంభాషణతో ఈ చర్చలు ముందుకు సాగవచ్చనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# త్వరలో ట్రేడ్‌డీల్ కుదరనుందా?



**ఇంటర్నెట్‌డెస్క్:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించడంతో భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది. ఈ రోజు రాత్రికి అమెరికా ప్రతినిధి భారత్‌కు రానున్నారని కేంద్ర ప్రభుత్వ అధికారులు మీడియాకు వెల్లడించారు. దాంతో మంగళవారం రెండు దేశాల మధ్య మళ్లీ చర్చలు జరగనున్నాయని పేర్కొన్నాయి.

మార్చి నుంచి ట్రేడ్ డీల్ కోసం అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతోన్న సంగతి తెలిసిందే ఇప్పటివరకు ఇరు దేశాల ప్రతినిధులు ఐదు దఫాలుగా చర్చించారు. ఆరవ రౌండ్‌కోసం ఆగస్టు 25న యూఎస్ బృందం భారత్‌కు వస్తుందని భావించారు. కానీ సుంకాల ఎఫెక్ట్‌తో ఆ పర్యటన కాస్తా రద్దయింది. అయితే ఒప్పందంలో మొదటి దశను ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదిలాఉంటే.. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానంటూ ట్రంప్ పోస్ట్ పెట్టగా.. తాను కూడా అమెరికా అధ్యక్షుడితో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని మన ప్రధాని బదులిచ్చారు. ఈ నేపథ్యంలో యూఎస్ ప్రతినిధి భారత్ పర్యటన చోటుచేసుకుంటోంది.

రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాల వేళ.. నవారో మళ్లీ స్పందించారు. చర్చలకు భారత్‌ను ఒప్పించామనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఇరుదేశాల మధ్య చర్చలు సానుకూలంగానే కొనసాగుతున్నాయని, ఇరుపక్షాలు సంతృప్తికరంగా ఉన్నాయని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు. మొదటి విడత ఒప్పందం నవంబర్ నాటికి ఖరారయ్యే అవకాశం ఉందన్నారు. వీటికి సంబంధించి చర్యలు చేపట్టాలని ఈ ఫిబ్రవరిలో భేటీ సందర్భంగా ట్రంప్-మోదీలు తమ ప్రతినిధి బృందాలను ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం భారత్ ఎగుమతులపై 50 శాతం అమెరికా సుంకాల భారం పడుతోంది.

## అమెరికా చెప్పినట్టు చేస్తే ప్రతిచర్యలు తప్పవు..

## చైనా స్ట్రాంగ్ వార్నింగ్



చైనా తోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై డ్రాగన్ కంట్రీ తీవ్రంగా స్పందించింది. కేవలం ఏకపక్షంగా వేధించేందుకు, ఆర్థిక బలప్రదర్శనకు అమెరికా ఇటువంటి చర్యలు చేపడుతోందని ఆరోపించింది. అమెరికా చెప్పినట్టు చేస్తే తాము ప్రతిచర్యలు చేపడతామని తీవ్ర హెచ్చరిక చేసింది. స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో సోమవారం నుంచి రెండు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైన వేళ చైనా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం.

రోజువారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని ఇతర దేశాల వలె రష్యాతో కూడా తమకు సాధారణ సంబంధాలున్నాయన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా చర్యలు ఏకపక్ష వేధింపులు, ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనమని మండిపడ్డారు. ఈ చర్యలు తీవ్ర స్థాయిలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయన్నారు. ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. భయపెట్టడం, ఒత్తిడి చేయడం లాంటివి సమస్యలను పరిష్కరించలేవని ఎప్పుడో నిరూపితమైందని లిన్‌జిన్ అన్నారు. ఉక్రెయిన్ విషయంలో చైనా విధానం ఎప్పుడూ ఒక్కటేనని, కేవలం చర్చలు, సంప్రదింపులతోనే ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు. ఏకపక్ష ఆంక్షలను చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఐరోపా, అమెరికా ఇప్పటికే రష్యాతో వ్యాపార లావాదేవీలు జరుపుతున్నాయని గుర్తుచేశారు. చైనా, రష్యా సంస్థల మధ్య సహకారం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు.

## చట్టవిరుద్ధంగా ఉంటే..'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తాం



**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేకపోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది.

వంతారాకు ఆలయ ఏనుగులు.. అందులో తప్పేం లేదన్న సుప్రీంకోర్టు

కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## హిందూమతంలో సమానత్వం ఉంటే వేరే మతంలోకి ఎందుకు మారుతారు..?



హిందువుల్లో కొందరు తమ మతాన్ని వదిలి మరో మతంలోకి మారుతుండటంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హిందూ మతంలో సమానత్వం ఉంటే మరో మతంలోకి మారడమనేది ఉండదని అన్నారు. సోమవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'హిందూ మతంలో సమానత్వం ఉంటే ఎవరైనా ఎందుకు వేరే మతంలోకి మారతారు..?' అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ప్రజలను మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయని అన్నారు. అది వారి హక్కు అని చెప్పారు. 'హిందూమతంలో సమానత్వమే ఉంటే అంటరానితనం ఇంకా ఎందుకు మిగిలి ఉంది..? అంటరానితనాన్ని మనం సృష్టించామా..? ఇస్లాం, క్రైస్తవం, ఇతర ఏ మతాల్లోనైనా అసమానత్వం ఉండొచ్చు. మేముకానీ బీజేపీకానీ ఎవరినీ మతం మారమని కోరం, ప్రజలే మతం మారుతుంటారు, అది వారి హక్కు కూడా' అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. హిందువులను టార్గెట్ చేస్తూ కర్ణాటక సీఎం చేసిన వ్యాఖ్యలపై విపక్షాలు మండిపడ్డాయి. కులం, మతం పేరుతో ప్రజలను విభజించేందుకు సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారని అసెంబ్లీలో విపక్ష నేత ఆర్ అశోక్ విమర్శించారు. అసమానత్వంపై ముస్లింలను సిద్ధరామయ్య ప్రశ్నించగలరా..? అని విమర్శించారు. దీనికిముందు బెంగళూరు శివాజీనగర్ మెట్రోస్టేషన్ పేరును సెయింట్ మేరీగా మార్చే ఒక ప్రతిపాదనకు సిద్ధరామయ్య ఆమోదం తెలిపారు. అది కూడా వివాదమైంది. సెయింట్ మేరి బాసిలికా వార్షిక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య.. శివాజీనగర్ మెట్రో స్టేషన్ పేరును సెయింట్ మేరీగా మారుస్తామని ఆర్చిబిషప్ పీటర్ మచడోకు హామీ ఇచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రానికి పంపుతామని చెప్పారు. దీన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. బుజ్జగింపు రాజకీయాల కోసం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తోందని విమర్శించింది.

## దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం



**పూర్ణియా:** దేశంలోని చొరబాటుదారులందర్నీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారం నాడు పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయని, అందువల్లే అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు. అయితే బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. 'ఈ రోజు సీమాంచల్, ఈస్ట్రన్ ఇండియాలో డొమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడకూతుళ్లు, సోదరీమణుల భద్రతపై ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించాను. కానీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయట దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయి' అని మోదీ విరుచుకుపడ్డారు. సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకూ తగ్గుతాయని వివరించారు. టూత్‌పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని చెప్పారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల,సెప్టెంబర్15(సూర్యరేఖ)** చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్యలతో కలిసి జిల్లా అధికారులు చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ...జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని పట్టాదారులు కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు.వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజకవర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని





రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు అంతర్గత సి.సి.రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని,ఈ క్రమంలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందాలని అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని,ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు.దోమల వృద్ధిని నిరోధించడంలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన-వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల క్రింద రాయితీతో వ్యవసాయ పరికరాలు 75 శాతం వాటర్ షెడ్ రాయితీ, 25 శాతం లబ్ధిదారుని వాటా కింద అందించడం జరిగిందని తెలిపారు.జైపూర్ మండలంలోని 6 గ్రామాలకు మొదటి దశలో 597 పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు.ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తారీకు వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని,ఇందులో భాగంగా ఆరోగ్య మహిళ - శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత,వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. సామాజిక, ప్రాథమిక,పట్టణ ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానాలు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా శిబిరాలలో పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో13 రోజులపాటు 91వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన సమస్యలను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**రంగారెడ్డి జిల్లా,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులను



ఆదేశించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (33) ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ 25,ఇతర శాఖలకు 08,మొత్తం 33 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)శ్రీనివాస్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు మండల తహశీల్దారులు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిద్దాం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి వెంకటేశ్వర్లు

**రంగారెడ్డి జిల్లా,సెప్టెంబర్15(సూర్యరేఖ)** పిల్లలకు పోలియో సోకకుండా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.అక్టోబర్ 12న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేయించాలని సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్బంలో జిల్లా వైద్యశాఖ అధికారి మాట్లాడుతూ...జిల్లాలో ఐదేళ్ళలోపు పిల్లలు 4లక్షల తొంబై వేల మంది పిల్లలు ఉన్నట్లు సర్వేలో గుర్తించడం జరిగిందన్నారు.అక్టోబర్12న ఆదివారం పోలియో భూత్,లలో పోలియో చుక్కలు వేస్తారని తప్పని సరిగా అందరూ ఆ రోజు భూత్ లోకి వెళ్ళి చుక్కలు వేయించాలని సూచించారు.13 నుండి 15వ తేదీ వరకి ఇంటింటికి వెళ్ళి ఆశవర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు



పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బందిని,ఆరోగ్య కార్యకర్తలను ఆశ కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమంలో భాగ్యస్వాములు చేయడం జరిగిందని తెలిపారు, పాఠశాలల పిల్లలకు,ఇతర 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఈ మహమ్మారి దరిదాపులోకి రాకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా అదికారులు,వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రియాబర్స్మెంట్ నిధుల విడుదల కోసం సబితా రెడ్డి చొరవు మరువలేనిది..

మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ





**రాజేంద్రనగర్,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల విడుదల కోసం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి చూపిన చొరవ మరువలేనిదని రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.ఈ మేరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మాజీ విద్యామంత్రి,ప్రతిపక్ష నేత సబితా ఇంద్రారెడ్డి చేసిన నిరంతర కృషి,గట్టిగా చేసిన డిమాండ్ల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం చివరికి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఈ నిర్ణయంపై ఆధారపడి ఉందన్నారు.సబితా ఇంద్రారెడ్డి విద్యార్థుల సమస్యను రాష్ట్ర ప్రజల ముందుంచి,బలమైన స్వరంగా పోరాడారన్నారు.ఈ కారణంగానే వేల కోట్లు రూపాయల బకాయిలు విడుదల కావడానికి దారితీసిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల మనోభావాలను ప్రతిబింబిస్తూ,వారికోసమే శ్రమించి విజయం సాధించిన సబితా ఇంద్రారెడ్డికి బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి..

ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,కు అంగన్వాడీ టీచర్లు విజ్ఞప్తి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్15(సూర్యరేఖ)**అంగన్వాడీ టీచర్లు,ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలని కోరుతూ రాజేంద్రనగర్ సర్కిల్ అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో అంగన్వాడి టీచర్లు సమస్యలను విన్నవించారు.కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ టీచర్లకు,ఆయాలకు రూ.18వేల వేతనంతో పిఎఫ్ చెల్లించాలని కోరారు.అంగన్వాడి కేంద్రంలోనే ప్రీ ప్రైమరీ తరగతులు,పీఎం శ్రీవిద్యను నిర్వహించాలన్నారు. టీచర్లు ఆయాల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని సూచించారు.గత సంవత్సరం ఎన్నికల ముందు 25రోజుల పాటు సమ్మె చేస్తే సమ్మె కాలపు వేతనం నేటికీ ఇవ్వలేదన్నారు. టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని వెల్లడించారు.టీచర్లను,హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.పక్క భవనాలు లేని అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పై సమస్యలన్నీ అసెంబ్లీలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రకాష్ గౌడ్,ను కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రుద్రకుమార్,భాస్కర్, అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు అనిత,సమీనా బేగం, మాధవి సుమలత జ్యోతి శోభ, రాణి,సబితా, విమల నవనీత మంజుల రాధా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్

రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో 13 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల ఫీజుల కోసం లేని డబ్బులు, కమిషన్లు, కాంట్రాక్టులకు మాత్రం ఎక్కడి నుంచి వస్తున్నాయో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులను చెల్లించామన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన మూడు వేల కోట్ల రూపాయలను కూడా చెల్లించామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డబ్బులు లేవన్న సాకుతో పెండింగ్ బకాయిలను ఇవ్వడం లేదని విమర్శించారు. డబ్బులన్నీ ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకే ఖర్చు అవుతున్నాయి, రీ యింబర్స్ మెంట్ కు ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పడం సిగ్గుచేటు అన్నారు.. కాలేజీల బంద్‌ను ఆపి వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న యూరియా కొరత, సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణమన్నారు కేటీఆర్. రైతుల కోసం కేటాయించిన యూరియాను కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఒక లారీ లోడ్ యూరియాను ఎత్తుకుపోవడం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల దోపిడికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక గన్ మ్యాన్ లారీ లోడ్ యూరియా ఎత్తుకుపోతే ఇక కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఎంత దోచుకుంటున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్,చంద్రబాబు, వైఎస్ఆర్, రోశయ్యలు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కేసీఆర్ కొనసాగించారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే కేసీఆర్ పేరు ఉందన్న ఏకైక కారణంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు అన్నింటినీ ఆపేశారని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకుతింటున్నారని మండిపడ్డారు. అప్పులు చేయకుండా ఆదాయం పెంచి పాలన చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి





**మంచిర్యాలలో రూ.26 కోట్లతో అమృత్ భారత్ పనులు..**
**కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**మంచిర్యాల,సెప్టెంబర్15(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101నాగ్ పూర్ - సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి,డి.ఆర్.ఎం. గోపాలకృష్ణన్ రఘు,దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్,లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ...రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని మంచిర్యాలలో రూ.26 కోట్లతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని,ఒక్కొక్క ట్రైన్ విలువ రూ.130 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు.హైదరాబాద్ నుండి పూణే,హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి రూ.258 కోట్లు కేటాయించడం జరిగిందని,2025 సంవత్సరంలో రూ.5 వేల 337 కోట్లల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. రూ.80 వేల కోట్లతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, రూ.42 వేల కోట్లతో పనులు కొనసాగుతున్నాయని రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఏ ప్రాంత అభివృద్ధి అయినా రైలు మార్గం,రోడ్డు మార్గం, విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని,ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రూ.1 లక్ష 50 వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని,ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రూ.3 కోట్ల 50 లక్షలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ...ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు.మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు.10 వేల కోట్లతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని,మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నాగల్ గిద్ద,సెప్టెంబర్15(సూర్య రేఖ)** నాగల్ గిద్ద మండలం మనూర్ మండలాలలో ఇటీవల కురిసిన అధిక వర్షానికి సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి కోరారు.ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల కురిసిన అధిక వర్షాలకు ఈ రెండు మండలాలలో సింగూరు బ్యాక్ వాటర్ ద్వారా వరి,పత్తి,పెసరు,మినుము,సోయాబీన్ తదితర పంటలు నీట మునిగాయని దీని ద్వారా ఆ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి ప్రభుత్వం తరపున వెంటనే నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు.మాజీ ఎమ్మెల్యేతో పాటు నాగల్ గిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి,మాజీ ఎంపీటీసీ నందు పటేల్,అశోక్ పాటిల్,శంకర్ పటేల్,సోపన్ పటేల్ వెంకట్ రాజ్వ,ఉల్లెప్ప మేత్రి,బాలాజీ,నాందేవ్ తదితరులు ఉన్నారు.

## ఆన్లైన్ మోసాలకు బలి కావొద్దు

**మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఉషారాణి**



**మంచిర్యాల,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ఆన్లైన్ మోసాలకు బలి కావద్దని మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఉషా రాణి సూచించారు.సోమవారం మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఉషారాణి ఆధ్వర్యంలో ముత్యంపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు.షీ టీం సభ్యులు మాట్లాడుతూ..మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై,యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడుగా మాట్లాడిన,ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని కోరారు.వాటి నుంచి ఎలా బయటపడటంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి,సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మంచిర్యాల,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ప్రభుత్వం ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.సోమవారం మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో గల కమ్యూనిటీ హాల్ పని విస్తరణ,నిర్మాణ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,పంచాయతీరాజ్ ఈఈ రామ్ మోహన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ..ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని,ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ పని విస్తరణ,నిర్మాణం (2వ అంతస్తు) చేపట్టడం జరిగిందని తెలిపారు.ఇందు కొరకు ఎంపి లాడ్స్ 2024- 25 నిధుల క్రింద రూ.50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ..2వ అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేసి జనవరి 1వ తేదీ నాటికి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## కమిషనర్‌ను కోరిన బీఆర్ఎస్ నాయకులు



**మణికొండ,సెప్టెంబర్15(సూర్యరేఖ)** మణికొండ మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ సర్వసభ్య సమావేశంలో దాడులకు తెగబడిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసు కమిషనర్‌ను కోరారు.ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు పోలీసు కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వెంకటేశ్వర కాలనీలో చిచ్చు పెట్టడానికి శతవిధాల ప్రయత్నం చేశారని,పలు దఫాలు కాలనీకి రావడం చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్,అదే మాదిరి కాంగ్రెస్ ముసుగులో వెంకటేశ్వర కాలనీ ప్రక్కన గల పాయినీర్ కాలనీ నివాసి,ఆల్ కాలనీ ఫెడరేషన్ కోశాధ్యక్షుడు రవీందర్ రెడ్డి,అల్కాపూర్ నివాసి యాక్సెంచర్ ఉద్యోగి అయిన ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి లక్ష్మీనరసింహం అలియాస్ వంశీ అండదండలతో ప్రత్యర్థి వర్గంగా రెండవ అసోసియేషన్ ఏర్పాటు కావడం అందుకుగాను అధ్యక్షుడుగా ఎం.రాజ్ కుమార్ కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో కాలనీ మొదటి నుండి ఉన్న వెంకటేశ్వర కాలనీ సర్వసభ్య సమావేశానికి వీరీ అనుచర బృందంతో కూడబలుక్కొని రావడంలో వారి దురుద్దేశం తేట తెల్లమౌతుందన్నారు.గత శాసనసభ ఎన్నికలలో ఉపేందర్నాథ్,షేక్ ఆరిఫ్ వారి స్నేహ బృందంతో ప్రస్తుత శాసన సభ్యునికి మద్దతు తెలుపడం వల్ల అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి,మణికొండ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కు కంటగింపు కాగా,అంతే కాకుండా గత ఐదు సంవత్సరాల కాలంలో మణికొండ మునిసిపాలిటీలో జరిగిన అవినీతిలపై,అక్రమ కట్టడాలపై, ప్రభుత్వ స్థలాల కబ్జాల గురించి సంబంధిత అధికారులకు, హైడ్రా కమిషనర్ తది తరులకు ఉపేందర్నాథ్,షేక్ ఆరీఫ్ లు ఫిర్యాదు చేయడం అందుకు అధికారుల జోక్యంతో వీరికి ఇబ్బంది కలుగడం వల్ల కూడా వీరిద్దరిపై కక్షసాధింపు చేయడానికి కొందరిని ఉసికొల్పడం వలన ఉద్దేశ పూర్వకముగా సర్వసభ్య సమావేశంలో గొడవ జరిగిందన్నారు. ఈ సమయంలో ఉపేందర్నాథ్ స్టేజీపై ఉండి ప్రేక్షక పాత్రవహిస్తూ పోలీస్ 112 కి ఫోన్ ద్వారా కంప్లైంట్ చేయడం జరిగినదని ప్రత్యయముగా ఐడి నంబర్ 20250001711 207 గా కేసు ఫైల్ అయినట్టు తెలియజేశారు. ఇక షేక్ ఆరిఫ్ ఆ దరిదాపుల్లో లేనే లేడనే విషయం ఎం.విశ్వనాథ్ ఎం.కోటేశ్వరరావులు ఇద్దరు దొమ్మినీ ఆపడానికి శతవిధాల ప్రయత్నించినట్లు సీసీ కెమెరాల ద్వారా తెట తెల్లమైయినను వాటిని పరిశీలించకుండా నార్సింగి పోలీసులు వెనక ముందు ఆలోచించక సరియైన సమాచారం సేకరించకుండా సంబంధిత దొమ్మికి కారణ భూతులను ఏకమొత్తంగా వదిలి అమాయకులపై కేసు నంబర్ 1795/2025 నమోదు చేయడం వింతగా ఉందని స్థానిక బీఆర్ఎస్ నాయకులు వాపోయారు.కొత్తగా వెలసిన అసోసియేషన్ సమావేశాలలో కానీ ఇతరాత్ర ఎప్పుడూ కూడా ఉపేందర్నాథ్,షేక్ ఆరిఫ్ లు వారి మధ్య జోక్యం చేసుకోలేదని అయినా వారు సర్వసభ్య సమవశానికి విచ్చేసి దొమ్మి కావడానికి కారణ భూతులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఎప్పుడూ కూడా సంయమనం పాటిస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కొనసాగగా ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆగడాలకు,వారు పెట్టించే పోలీసు కేసులకు భారత రాష్ట్ర సమితి పార్టీ గులాబీ దళ సైనికులు ఎట్టి పరిస్థితుల్లో భయపడేది లేదని పైపెచ్చు అవసరమైతే ఉద్యమ స్పూర్తితో మళ్ళీ ఒకసారి ముందుకు సాగడానికి స్థానిక మణికొండ నాయకత్వం వెనుకాడరణి తెలియ పరుస్తూ ఇకముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ దుశ్చర్యలను మానుకోని ప్రజాసంక్షేమ కార్యక్రమాలు తలపెట్టాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులు హితువు పలికారు.ఈ ఫిర్యాదుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**రూ.1 కోటితో సీసీ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం..**

**ఉప్పల్,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో రూ.93లక్షలతో సీసీ రోడ్లు, రూ.7లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ఏ.ఈ.రాజ్ కుమార్,కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ హిల్స్ 40ఫీట్ రోడ్డు నుండి హనుమాన్ దేవాలయం వరకు రూ.65 లక్షలతో తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతా యని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. రాజ్ కుమార్,దుర్గం నవీన్ యాదవ్,గోవింద్ కుమార్ స్వామి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి పి.రామచందర్,ఎం.సుధాకర్ రెడ్డి,టి.విజయ సింగ్,ఈ.మహేందర్,టి శ్రీనివాస్ రెడ్డి,ఏ.రవి,జి. కొమురయ్య,వెంకటేష్ గౌడ్,ఏ. బిక్షపతి,ఏ. రాజు,ఎండి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై మత పెద్దలతో అవగాహన కార్యక్రమం







**రామాయంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)** బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని విజన్ సంస్థ డైరెక్టర్ వంగరి కైలాస్ పిలుపునిచ్చారు."బాల్య వివాహాలు లేని భారత్ మనందరి కల కావాలి"అని ఆయన అన్నారు.సోమవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో యాక్సెస్టు జస్టిస్ సౌజన్యంతో విజన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఏడుపాయల ఆలయం, చాకిరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయం,మెదక్ చర్చిలో మతపెద్దల సమక్షంలో బాల్యవివాహాల నిరోధక చట్టం,వాటి దుష్ప్రభావాలపై వివరించారు. ఆలయాలు మసీదులు చర్చీలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వంగరి కైలాస్ మాట్లాడుతూ...జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విజన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులుగా అన్ని మతస్థలాల్లో ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.బాల్య వివాహాలపై సమాచారం తెలిసినవారు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్టానికి విరుద్ధంగా బాల్య వివాహం నిర్వహిస్తే రూ.1 లక్ష జరిమానా,రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష తప్పనిసరిగా ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ యాదగిరి సంజీవ్,ఆలయాల మతపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మెదక్,సిద్దిపేటకు రాకపోకలు ప్రారంభం





**తాత్కాలిక రోడ్డు నుండి వాహనాలను పంపిస్తున్న ఎంపీడీవో రాజిరెడ్డి.ఎస్ఐ రాజేష్..**

**నిజాంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)** మండలం నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి గత 15 రోజుల క్రితం కృంగిపోవడంతో మెదక్ నుండి సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ఆర్అండ్ బి అధికారులు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక రోడ్డు వేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చి వాహనాల రాకపోకలను ప్రారంభించామన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ... నందిగామ గ్రామం వద్ద భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి కల్వర్టు కుంగిపోవడంతో గత 20 రోజుల నుండి రామాయంపేట నుండి సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోగా ప్రత్యామ్నాయంగా ఆర్అండ్ బి అధికారులు తాత్కాలిక రోడ్డు అందుబాటులోకి తీసుకువచ్చి రాకపోకలను ప్రారంభించి ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బ్రిడ్జి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కావున కొత్త బ్రిడ్జి నిర్మించేంతవరకు వాహనదారులు తాత్కాలిక బ్రిడ్జి పైనుండి వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని ఆదేశించారు.అలాగే రోడ్డు మరమ్మతులకు సహకరించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లకు, మండల గ్రామ ప్రజలు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్అండ్ బి అధికారి రాయపాటి,గ్రామ కార్యదర్శి యాదవలక్ష్మి,మాజీఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు విద్యుత్ ఏఈ గణేష్,లైన్మెన్ రాజేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పంజా మహేందర్,నసీరుద్దీన్, అంజిరెడ్డి రుషికేష్, చందు, బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ అంజయ్య అభిషేక్ ఆకుల రాములు బీఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు...



**నిజాంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)** మండల పరిధిలోని ఖాసీం పూర్ గ్రామానికి చెందిన ధరావత్ చందు(43) సోమవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.మృతునికి కుమారుడు లేకపోవడంతో అతని ఏకైక కుమార్తె సోని పుట్టెడు దుఃఖముతో తలకొరివి పెట్టి కన్నతండ్రి రుణం తీర్చుకుంది.కూతురు కన్నతండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహిస్తుండటంతో గ్రామస్తులు సైతం ఆమెకు తోడుగా ఉండి ధైర్యాన్ని ఇచ్చారు.

### మృతరాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బండారి చిన్నక్క ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం ఉరివేసుకొని ఇంటిలో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.(37) ఆమెకు కూతురు రుచిత(15),కొడుకు హరీష్(12)ఇట్టి విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు కాంటారెడ్డి తిరుపతి రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులుమావురం రాజు, ఉపాధ్యక్షులు రామలుగౌడ్ తాడేంమల్లేశం,బండారి యాదగిరి,కుమార్,అనిల్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇసుక మెట్టల తొలగింపు..



**నిజాంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సోమవారం ఇటీవల భారీ వర్షాల కారణంగా వరద నీరు ద్వారా పంట పొలాల్లో ఇసుక మెటలు పెట్టిన వరి పంట పొలాలను ఎంపీడీవో రాజిరెడ్డి, వ్యవసాయఅధికారి సోమలింగారెడ్డి,ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పంట పొలాలలో ఇసుక మెట్టలు పెట్టిన ఇసుకను జాతీయ ఉపాధి హామీ పథకం కింద తొలగించి,తిరిగి పొలాలను పూర్వస్థితికి తెచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇసుకమెట్ట వేసిన రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ అవకాశం ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్నవారే అర్హులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి యాదవ లక్ష్మి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీతిరుమలనాథ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు..



**నిజాంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమలనాథ స్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ పురోహితుడు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉయ్యాల పానపు సేవ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్,కాకి రాజయ్య, తదితరులు ఉన్నారు.

# హబ్సిగూడ ఓ.యూ.క్యాంప్ బస్తీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లో హబ్సిగూడ ఓ.యూ. 3,4,5వ క్యాంప్స్ బస్తీలో వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ బస్తీలకు వెళ్ళే రహదారులు ఇబ్బందిక రంగా మారడంతో బస్తీ యువకులు అందరూ కలిసి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వారి సమస్య పట్ల స్పందించి సోమవారం ఆయా ప్రాంతాల్లో ఆయన పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది.బస్తీ సమస్యలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని వారికి మనోధైర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా) సీనియర్ నాయకులు జావిద్ హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్, సాయికిరణ్, అస్లాం,ఇర్ఫాన్ ఖలీమ్ అల్తాఫ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఘన సన్మానం చేసిన బిజెపి నాయకుడు కొయ్యల ఏమాజీ



**బెల్లంపల్లి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ వందే భారత రైలు ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఆయన సమర్థ నాయకత్వం ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న సేవలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కొయ్యల ఏమాజి మాట్లాడుతూ...కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దేశాభిమాని,ప్రజల కోసం నిత్యం కృషి చేసే నాయకుడు అని ప్రశంసించారు.ముఖ్యంగా మన రాష్ట్ర అభివృద్ధికి,శాంతి సామరస్యానికి ఆయన ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేడుకలో రాజ్య స్థాయి నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొని రాష్ట్ర ప్రజలు చేసే అభిమానం వ్యక్తం చేశారు.

## ఆటో యూనియన్ సలహాదారులు కానవత్ శంకర్ నాయక్ మృతి పట్ల దిగ్భ్రాంతి

**ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపి ఆర్థిక సాయం.. కంది శ్రవణ్ రెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్15(సూర్యరేఖ)**హబ్సిగూడ జి.జి.కాలనీ సీనియర్ నాయకులు, ఎన్.జి.ఆర్.ఐ.మెట్రో ఆటో యూనియన్ సలహాదారులు కానవత్ శంకర్ నాయక్ మృతి చెందారు.ఆయన మృతి పట్ల పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మేడ్చల్-మల్కాజిగిరీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.శంకర్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా), హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి భారీ ధర్నా విజయవంతం చేయాలి



**బెల్లంపల్లి,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవికి వినతిపత్రం సమర్పించి, హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డీఎంహెచ్వో) క్యాంపస్ ఎదుట రేపు జరిగే భారీ ధర్నాకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధంగా ఉన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నారాయణ ప్రకారం,గత 6 నెలలుగా వేతనాలు అందక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు.ఈ కారణంగా కార్మికులు సమస్యల పరిష్కారానికి తాత్కాలిక పరిష్కారాలను కోరుతూ వినతిపత్రం ద్వారా ప్రభుత్వాన్ని ఆహ్వానించారు.రాష్ట్ర స్థాయి కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల పెద్ద ఎత్తున హాజరు కట్టి శక్తివంతమైన ధర్నా నిర్వహించాలని ఆహ్వానించారు.ఈ ధర్నా ద్వారా కార్మికుల వేతనాలు వారి ఉద్యోగ హక్కుల పరిరక్షణకు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## న్యాయవాదులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**న్యాయవాదులకు రక్షణ చట్టం చేయాలి**
**బిజెపి నేత,న్యాయవాది కొయ్యల ఏమాజి**



**బెల్లంపల్లి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని, వారి రక్షణకు చట్టం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తున్న న్యాయవాదులపై వ్యక్తిగతంగ దాడులకు పాల్పడడం శోచనీయం అన్నారు.ఈనెల 8వ తారీఖున మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు,ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు ఎండి జహీర్ అలీ,9వ తేదీన ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు ఇజ్జగిరి మనోజ్ పైన జరిగిన దాడులను నిరసిస్తూ న్యాయవాదులు నిరసన కార్యక్రమాలు చేయాలని కోరారు. బెల్లంపల్లిలో ఆయన మాట్లాడుతూ... గతంలో గోదావరిఖనిలో ఇద్దరు న్యాయవాద దంపతులను మిట్ట మధ్యాహ్నం నరికి చంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల ఆసిఫాబాద్లో నరహరి అనే న్యాయవాదిపై దాడి చేశారని తెలిపారు.ఇలాంటి దాడులు రోజూ ఏదో ఒక చోట జరుగుతున్నాయని అన్నారు.దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఏఐటియుసి గుర్తింపు సంఘానికి సమ్మె నోటీసు ఇవ్వాలని డిమాండ్



**బెల్లంపల్లి,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** సింగరేణి కార్మిక వర్గం మద్దతుతో పోరాట సంఘం ఏఐటియుసి గుర్తింపు సంఘం ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించి మౌనముద్ర వేయడం సరికాదని ఎస్జికె ఎస్ రాష్ట్ర కన్వీనర్ అంబాల మహేందర్ సూచించారు.సింగరేణి యాజమాన్యంతో మూడు నాలుగు దఫాలుగా నిర్వహించిన సమావేశాల తర్వాత కూడా సమస్యలపై సర్కులర్లు విడుదల కాకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. కార్మికవర్గ సమస్యలు పరిష్కారానికి తాత్కాలిక మార్గాలుగా మౌనంగా వ్యవహరించడం చిత్తశుద్ధికి విరుద్ధమని అన్నారు.ఇప్పటికైనా గుర్తింపు సంఘం సమ్మె నోటీసు ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె పోరాటాన్ని ముందుకు నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు.సమ్మె నోటీసు ఇవ్వకపోతే కార్మిక వర్గం గుర్తింపు సంఘాన్ని స్వయంగా కాలగర్భంలో సమ్మెకు గతించే అంశంగా పేర్కొన్నారు.

## 35వ దసరా ఉత్సవ సమితి నూతన అధ్యక్షులుగా అల్వాల ఇంద్రసేనారెడ్డి..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్15(సూర్యరేఖ)** భాగ్యనగర్ లంగర్ హౌజ్, సంగమం సంగముచు మఠం రాంలీలా మైదాన్ ప్రాంగణంలో ప్రతి ఏటా అత్యంత ఘనంగా నిర్వహించు దసరా ఉత్సవాలకు 2025-26కు గాను నూతన 35వ కమిటీని దసరా ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు ఆరేళ్ల కృష్ణ యాదవ్,సంఘ సేవకులు ఉదయ్ కుమార్,ల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.లంగర్ హౌస్ దసరా ఉత్సవ సమితి 2025-26 నూతన 35వ కార్యవర్గం అధ్యక్షులుగా అల్వాల ఇంద్రసేనారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉప్పరి పాండు కుమార్,కోశాధికారిగా సుధీర్ యాదవ్,కోశాధికారిగా లంగర్ హౌస్ పెద్దలు ఆరేళ్ల కృష్ణ యాదవ్,ఉదయ్ కుమార్,లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంత్సరం మాదిరిగానే అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## మల్లాపూర్ డివిజన్ లోని ఓపెన్ నాలాలో ఉన్న వాటర్ లైన్,ను తొలగించండి..

**కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయిగౌడ్**



**ఉప్పల్,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** మల్లాపూర్ ఓపెన్ నాలాలో వరద నీరుకు అడ్డుగా ఉన్న వాటర్ పైప్ లైన్లు తొలగించాలని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ డివిజన్లో సుమారు 45 చోట్ల ఉండడంతో నాలాలో వస్తున్న మట్టి చెత్త అడ్డుపడడంతో వర్షం వచ్చినపుడ్డ ఇళ్లలోకి వరద నీరు వస్తుందని తెలిపారు.సమస్యను జలమండలి అధికారులకు తెలియజేయడంతో జలుమండలి డీజీఎం సతీష్, జిహెచ్ఎంసి ఏఈ స్రవంతి,జలమండలి ఏఈశ్రీరాజ్, లు సోమవారం పరిశీలించారు.సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించాలని జలమండలి అధికారులకు కప్పర సాయికిరణ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోవర్ధన్ రెడ్డి,అల్తాప్, మనోహర్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై సామాజిక తనఖీ..



**నాగల్ గిద్ద,సెప్టెంబర్15(సూర్యరేఖ)** నాగల్ గిద్ద కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనకి చేపడుతున్న అధికారులు సంవత్సరానికి సంబంధించి సుమారు ఐదు కోట్ల 65 లక్షల 47 వేల నిధులకు ఉపాధి హామీ పథకంపై సోమవారం నాగల్ గిద్ద మండల కేంద్రంలో అధికారులు 31 గ్రామపంచాయతీలకు సంబంధించి సామాజిక తనకి చేపట్టారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల మాస్టర్ రోల్ తో పాటు రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు నిధులు దుర్నియోగం అయినట్లు గుర్తించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ... దుర్వినియోగం ఆయన నిధులను రికవరికి ఆదేశిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అదనపు పీడీ బాల్ రాజ్, ఏపీ డి.రాజు,ఏఈఓ నగేష్,సోషల్ ఆడిట్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో సహకార సంఘం నూతన ఇన్‌చార్జ్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ..



**రామాయంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)**రామాయంపేట సహకార సంఘం ఇన్‌చార్జ్ చైర్మన్‌గా అల్లాదుర్గ్ క్లస్టర్ ఆఫీసర్ మొహమ్మద్ ఫయాజ్ దొద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా ముఖ్య లక్ష్యం అన్నారు.సభ్యుల అవసరాలు తీర్చడంలో పారదర్శక విధానాన్ని అనుసరిస్తాను.రైతులకు, స్థానిక ప్రజలకు సంఘం ద్వారా మరింత మేలు జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.సంఘం అభివృద్ధి దిశగా కొత్త చైర్మన్ పలు వినూత్న చర్యలు చేపట్టాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ పుట్టి నర్సింలు సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ ఖాజా బందనవాజ్ దర్గాలో మిత్రకృష్ణ ప్రార్థనలు..





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్15(సూర్యరేఖ)**కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా ప్రాంతంలో గల హజ్రత్ ఖాజా బందనవాజ్ దర్గాకు వెళ్లిన మిత్ర అసోసియేట్స్ వ్యవస్థాపకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) దర్గాపూలు చల్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్రకృష్ణ మాట్లాడుతూ...దర్గాకు సుదూర ప్రాంతాలనుండి కులమతాలకు అతీతనగా వచ్చి ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు.షరీఫ్ ప్రధాన ద్వారం వద్ద ఉన్న చారిత్రాత్మక పదకొండు మెట్ల (గ్యారాసీధి)వద్ద హజ్రత్ సయ్యద్ ఖ్వాజా బందే నవాజ్ దర్గా ఉర్సు సాంప్రదాయ జెండా గుర్తుగా నిలిచిందన్నారు.

# చిల్కానగర్ డివిజన్లోని అన్ని పార్కులకు మహర్దశ





**రూ.1 కోటి ప్రతిపాదనలు..**
**కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ**

**ఉప్పల్,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణతో కలిసి డివిజన్లోని పలు కాలనీలలోని పార్కులను సందర్శించి మంజూరైన పనులను పర్యవేక్షిస్తూ కొత్త పనులకు మంజూరు చేయాలని కోరారు.బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ పార్కులో కాంపౌండ్ వాల్ కు మరమ్మత్తు వాల్ పెయింటింగ్,అదేవిధంగా నూతన గేట్ వాటర్ బోర్ ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.బాలాజీ ఎంక్లేవ్ లోని ఫ్రీడమ్ పార్కులో మంజూరైన వాకింగ్ ట్రాక్, బెంచీలని ప్రహరీ గోడని వెంటనే కాంట్రాక్టర్ తో పనులను పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు.నార్త్ కళ్యాణపురిలో కాలనీలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ ను పార్కు బయటకి షిఫ్ట్ చేయాలని, మంజూరైన వాచ్ మెన్ రూమ్,టాయిలెట్స్ ని వెంటనే కాంట్రాక్టర్,తో చేపియాల్సిందిగా కోరుతూ,పార్కులో ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నారని,పార్కులో ఉన్న మొక్కలను,ఓపెన్ జిమ్ పరికరాలను విరగొట్టిన విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లి పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. కళ్యాణపురి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయాలని,బ్యాంక్ కాలనీ పార్కులో వాచ్మెన్ రూమ్,సీసీ కెమెరాలు,చిల్డ్రన్ ప్లేకుమెంట్ ని,టాయిలెట్లను ఈశాన్యం మూల నుంచి తొలగించి వేరే మూలకి మార్చాలని,బాలాజీ ఎంక్లేవ్ రాఘవేందర్ నగర్ కాలనీలో ఆనుకొని ఉన్న పార్కులో వాకింగ్ ట్రాక్, గజబు,బెంచీలు ఓపెన్ జిమ్,ప్లేటేబుల్స్ ని ఏర్పాటు చేయాలని కోరారు. హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ... పార్కులలో కావాల్సిన నూతన ప్రతిపాదనలను వీలైనంత తొందరలో మంజూరు చేయిస్తానని మంజూరైన పనులను వెనువెంటనే కాంట్రాక్టర్లతో పూర్తి చేయిస్తానని తెలిపారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణను సత్కరించి బాలాజీ ఎంక్లేవ్ పార్కులో నూతన గజబోని ,గార్డెన్ గ్రాస్ని, నూతన బెంచీలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కోకొండ జగన్,వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు,బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,వలి,నార్త్ కళ్యాణపురి అధ్యక్షులు శివారెడ్డి, కళ్యాణపురి సెక్రటరీ వికాస్ బ్యాంకుకాలనీ అధ్యక్షులు గఫూర్ కార్యదర్శి సందీప్ భూషణ్, వెంకటేశం కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ





**బెల్లంపల్లి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించబడింది.జిల్లా కౌన్సిల్ సభ్యుడు డిహెచ్ పిఎస్,జిల్లా అధ్యక్షుడు డిఆర్ శ్రీధర్,సీనియర్ నాయకుడు చిప్పనరసయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, చిప్ప నరసయ్య డిఆర్ శ్రీధర్ ప్రసంగించి,భూమి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటం ప్రాధాన్యతను వివరించారు.4500 మంది కమ్యూనిస్టులు మద్దతుతో సాగిన ఈ పోరాటం వలన 3000 గ్రామాలు విముక్తి పొందినట్లు,పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేసిన చరిత్రను విద్యార్థులకి పాఠ్యాంశంగా చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రైతు కూలీలు నైజాం నిరంకుశ పాలన జమీందారులు దొరలు చేపట్టిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగించిన కథను ప్రజలకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశమని చెప్పారు. సెప్టెంబర్ 17దినాన్ని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భాజపా బీఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్,లతో సంబంధం లేనట్టు స్పష్టం చేశారు.రాష్ట్ర సమితి సభ్యుడు బొల్లంపూర్ణిమ,పట్టణ సహకారదర్శి బొల్లం తిలకంబెడ్కర్ బీకెఎంయు జాతీయ సమితి సభ్యుడు అక్క పెల్లిబాబు,సీనియర్ నాయకుడు జూపాక కొమరయ్య,బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,బీకెఎంయు జిల్లా కార్యదర్శి జిసి మాణిక్యం,రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల రాజేశం,కొండు బానే,జిల్లా సమితి సభ్యుడు రత్నం రాజ్యం పట్టణ కార్యవర్గ సభ్యుడు బొంకూర్ రామచందర్, శనిగారపు రాజేందర్ నాయకుడు అందుగుల రాజేందర్,గుండా ప్రశాంత్,నస్పూరి భూదేవి ఉప్పుల శంకర్ రవీందర్,కలువల రాయమల్లు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**మందమర్రి,సెప్టెంబర్15,(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17వ తారీఖున (బుధవారం)ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కీళు ,,మోకాళ్ల నొప్పులు,బిపి,షుగర్,పక్షవాతం,అజీర్ణం, మలబద్ధకం,అస్తమా,స్త్రీ సంబంధిత,దీర్ఘకాలిక వ్యాధులకు గురువారం ఉదయం10 నుండి సాయంత్రం6 గంటల వరకు సిఈఆర్ క్లబ్ లో (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద,హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు,కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం తెలిపింది.



# ఆటో స్టాండ్ కాపాడేందుకు ఆటో డ్రైవర్ల దీక్ష పోరాటానికి సిద్ధం





యూనియన్ లీడర్ రామ్ కుమార్

**బెల్లంపల్లి,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ కాంటా చౌరస్తాలోని ఆటో స్టాండ్ స్థలం కబ్జా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై ఆటో డ్రైవర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ స్థలాన్ని నూతన ఫ్రూట్ మార్కెట్ షాపులకు దారి కల్పించేందుకు మున్సిపల్ కమిషనర్ నిర్ణయం తీసుకోవడం.ఆటో స్టాండ్ హక్కులకు మించిపోయే చర్యగా యూనియన్ లీడర్ రామ్ కుమార్ ఖండించారు.ఈ స్థలం నిత్యవసరమైన ఆటో పార్కింగ్ ప్రాంతంగా ఉపయోగించబడుతున్నది. ప్రయాణికుల సేవల కోసం ప్రతిరోజూ వందలాది ఆటోలు సింగరేణి కన్నెపల్లి భీమిని,వేమనపల్లి, దహేగాం మండలాలకు వెళ్ళి వేలాది ప్రయాణికులను వారి గమ్యస్థలాలకు చేరవేస్తున్నా యని రామ్ కుమార్ వివరించారు. రామ్ కుమార్ స్పష్టం చేసినట్లు, గతంలో మున్సిపల్ అధికారులు ఆటో స్టాండ్ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఫ్రూట్ మార్కెట్ షాపులకు కొత్త దారి ఏర్పాటుచేసే చర్యను ఆటో డ్రైవర్ల హక్కులకు వ్యతిరేకంగా మలచడం తగినది కాదన్నారు.అవసరమైతే దీక్ష,సమ్మె,ధర్నాల ద్వారా తమ హక్కులను కాపాడేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు యూనియన్ లీడర్ రామ్ కుమార్ హెచ్చరించారు. అన్ని ఆటో డ్రైవర్లు ఐక్యంగా నిలబడాల్సిన బాధ్యత పెద్దన్నగా మున్సిపల్ కమిషనర్ పై ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంతకుముందు జరిగిన ఎన్నో అశక్తమైన చర్యలతో సమస్యలు పరిష్కారం కాకపోవడం కార్మిక వర్గానికి తీవ్ర బాధ కలిగిస్తున్నదని చర్చించారు.సమస్య పరిష్కారానికి ఏఐటియుసి గుర్తింపు సంఘాన్ని కూడా ఆహ్వానించి సమ్మె నోటీసు ఇచ్చి సమగ్ర పోరాటాన్ని కొనసాగించాలని రామ్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఫెడరేషన్ ఆఫ్ కార్వాన్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా అరవింద్ యాదవ్..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్15 (సూర్యరేఖ)** ఫెడరేషన్ ఆఫ్ కార్వాన్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సలహా దారులుగా సంతోష్,భూపతి బాలరాజేశ్వర్ రావు,సదానంద్ ప్రసాద్,ప్రవీణ్ యాదవ్ జలీల్,పబ్బతి నారాయణ శ్రీనివాస్ రామ్ యాదవ్ వేణులు కాగా అధ్యక్షుడిగా అరవింద్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా అర్జున్, కోశాధికారిగా మల్లికార్జున్ రెడ్డి,ధ్యక్షులుగా వెంకన్న మజీద్ అహ్మద్,రాజు యాదవ్ జాయింట్ సెక్రట రీలుగా షాబాజ్ సోను లతీఫ్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా విజయ్ అక్తర్ యూసుఫ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి ఎదురుచుపులా



దేవర శ్రీనివాస్..

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్15(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పాలనలో తెలంగాణా రాష్ట్రంలో ఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని, ఇదేమి దోర్భగ్య పాలనా అని ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ నాయకుల చెప్పు చేతల్లో యూరియా కేంద్రాలు కొనసాగుతున్నాయని పత్రికలే గోషిస్తున్నాయన్నారు.చాల ప్రాంతాల మండలం కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంల వద్ద యూరియా కోసం రైతులు పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్,లను క్యూలైన్ పెట్టారని అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదన్నారు. వ్యవసాయ పనులు చేస్తూ యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని,క్యూలైన్లో ఎక్కువ సేపు నిలబడ లేక పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్సను పెడుతున్నారని, ప్రభుత్వం అవినీతితో కళ్ళు మూసుకుపోయి గుడ్డిగా మారిందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు కళ్ళు తెరచి వాస్తవాలు గుర్తించి కేంద్రం నుండి వస్తున్నాయూరియాను రైతుల అవసరాల మేరకు యూరియాను వెంటనే సరఫరా చేయాలని దేవర శ్రీనివాస్ కోరారు.

# టీపీసీసీ సారధిబొమ్మ మహేష్ కుమార్ గౌడ్,కు ఘన సన్మానం



**కామారెడ్డి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఘన సన్మానం చేశారు.మహేష్ కుమార్ గౌడ్ టీపిసిసి అధ్యక్ష చేపట్టి సంవత్సరమైన సందర్భంగా కామారెడ్డి జిల్లా నేతలు ఘన సన్మానం చేశారు.సన్మానం చేసిన వారిలో అజ్మతుల్లా హుస్సేన్,నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,అర్బన్ అధ్యక్షులు సూడా చైర్మన్ హాజరయ్యారు.అనంతరం డిసిసి అధ్యక్షులను ఉద్దేశించి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఆయన సూచించారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్..

ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**కొల్చారం,సెప్టెంబర్15(సూర్యరేఖ)** అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధితకుటుంబాలకు ప్రభుత్వం అందించే సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామానికి చెందిన బిట్ల నాగరాణికి రూ.48వేల చెక్కుకు సోమవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారుల కుటుంబసభ్యులకు నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు దుర్గారెడ్డి,గుంజరి ప్రవీణ్ కుమార్, కాంతారావు వెంకటేష్ గౌడ్,రవితేజరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చండీ మంత్రాలయంలో 45వ చండీ శరన్న నవరాత్రి ఉత్సవాలు..

**కామారెడ్డి,సెప్టెంబర్15(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చండీ మంత్రాలయం హియానంద ఆశ్రమంలో ఈనెల 22నుండి అక్టోబర్ 10వరకు శరన్న నవరాత్రులు ఉత్సవాలు జరుగుతాయని ఆశ్రమ పరివార సభ్యులు తెలిపారు. ఆశ్రమంకు వచ్చేవారు నలుపు రంగు దుస్తులు, వస్తువులు క్యారీ బ్యాగులు తీసుకురావద్దని వారు తెలిపారు.29,30,1 తేదీలలో యజ్ఞం జరుగుతుందని తెలిపారు భక్తులు హాజరై అమ్మ బాబా ఆశీర్వాదాలు తీసుకోవాలని సూచించారు.

## ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం..





**మందమర్రి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఇంజినీర్స్ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.సోమవారం జనరల్ మేనేజర్ సమావేశం మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, జిఎం సిపిపి మనోహర్,లు పాల్గొని విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ... భారతదేశంలోనే అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి నీటిపారుదల త్రాగునీరు పథకాల ద్వారా జలవనరుల సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరు పొందాడని సెప్టెంబర్ 15న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన గౌరవార్థం ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుకుంటున్నామని వారు అన్నారు.వారు నిజాయితీ క్రమశిక్షణ గొప్ప వ్యక్తిత్వం స్మరించుకోతగ్గదని ఆయన జయంతిని ఇంజనీర్ గా జరుపుకుంటామని వారు అన్నారు. 1861 సెప్టెంబర్ 15న బెంగళూరు దగ్గరలో మద్దెనహళ్లిలో పేద కుటుంబంలో జన్మించిన విశ్వేశ్వరయ్య పూర్వీకులు తెలుగువారు కావడం గొప్ప విషయం అన్నారు. భారతదేశం గర్వించే ఇంజినీర్ అనీ,వారి స్ఫూర్తితో దేశ నిర్మాణంలో అందరూ భాగం కావాలని,ప్రపంచ స్థాయిలో తన ప్లానింగ్,లకు కట్టడాలకు గుర్తింపు సాధించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ క్వాలిటీ మజుందార్,జిఎం అండర్ గ్రౌండ్స్ రఘురామిరెడ్డి, జనరల్ మేనేజర్ ఓసిపి సూర్యనారాయణ రాజు గనుల డిపార్ట్మెంట్ల ఇంజనీర్లు,అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తీరుస్తున్న ఆకుల రూపరవికుమార్..



**కామారెడ్డి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు సరంపల్లె గ్రామంలోని వాటర్ ట్యాంకులకు ఉండే మోటారు గత మూడు రోజుల క్రితం కాలిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ ఆకుల రూపా రవికుమార్ మోటార్ ను బాగు చేయించి సోమవారం మోటర్ బిగించి ప్రజల దాహార్తి తీర్చారు.రవికుమార్ చేసిన మంచి పనికి సరంపల్లి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఇలాంటి నాయకుడు గ్రామానికి ఒక్కరు ఉంటే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# ఆకుల రంగుల పట్టికతో ఎరువుల ఆదా





**రామయంపేట,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ఆకుల రంగుల పట్టిక సహాయంతో ఆకు యొక్క రంగును బట్టి ఎరువులను వేసుకున్నట్లయితే నియమిత మోతాదులో ఎరువుల వాడకం వల్ల పంటలకు చీడపీడల బెడద తగ్గుతుంది. సాధారణంగా రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడడం ముఖ్యంగా నత్రజని సంబంధిత ఎరువులను వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ప్రతి పంటకు సూచించిన మేరకు కాకుండా ఎక్కువ మొత్తంలో ఎరువులు వేయడం జరుగుతుంది.ఎక్కువ ఎరువులు వేయడం ద్వారా పంట దిగుబడి ఎక్కువగా పెరుగుతుందని,రైతులు అపోహ పడతారు కానీ పంట తన సామర్థ్యం మేరకు మాత్రమే ఎరువులను వేరు వ్యవస్థ ద్వారా శోషించి ఆ రకం యొక్క సామర్థ్యమును బట్టి దిగుబడి రావడం జరుగుతుంది.కానీ రైతులు నత్రజని సంబంధిత ఎరువులు ముఖ్యంగా యూరియా ఎరువును ఎక్కువగా వేయడం ద్వారా పంట ఎక్కువగా పచ్చబడటం వలన ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహ ఉంది.పంట ఆకుల రంగుల తీవ్రతను బట్టి ఎరువుల మోతాదు. అతి సులభంగా గుర్తించే విధంగా ఆకుల రంగుల పట్టికను ప్రవేశపెట్టడం జరిగింది.దీనికి ఎలాంటి సాంకేతిక నైపుణ్యం అవసరం లేదు కేవలం ఆకుల రంగులను ఈ పట్టికలోని వివిధ దశల్లో ఉన్న రంగుల ఆధారంగా గుర్తించవచ్చు ఒకటి రెండు దశలో లేత ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే ఆ పంటకు నత్రజని ఎరువులు తప్పనిసరిగా వేయాలని,మూడు నాలుగో దశలో మద్యస్థ ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే కొంతమేరకు తగ్గించుకొని,నత్రజని ఎరువులను వాడాలని,ఐదు ఆరవ దశలో ఉన్నటువంటి ముదురు ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే వాటికి నత్రజనికి సంబంధిత ఎరువుల వాడకం తక్కువ చేసుకోవాలని అర్థం.ఈ రంగుల ఆధారంగానే ఎరువులను వినియోగించడం ద్వారా నియమిత మోతాదులో ఎరువులు వాడుకొని మంచి దిగుబడులను సాధించవచ్చని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ తెలిపారు ఆకుల రంగుల పట్టిక ఉపయోగించి ఆకుల రంగులను గుర్తించి ఎరువుల వాడకంపై రామాయంపేట పట్టణ శివారులో గల అశోక్ అనే రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉద్యానరంగంపై పర్యావరణ మార్పులపై జాతీయ సదస్సు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ఉద్యమరంగంపై పర్యావరణ మార్పులు ప్రభావాలు, అనుసరణ,ఉపశమన వ్యూహాలు అనే అంశంపైన శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం,తెలంగాణ ఉద్యానశాఖ,బీహార్ లోని సమస్తిపూర్ లో గల రాజేంద్రప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ నాబార్డ్ హైదరాబాద్, భూశాస్త్రాల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు.సదస్సు సెప్టెంబర్18 నుండి 19 సెప్టెంబర్ వరకు సిద్దిపేట జిల్లా ములుగులోని ఉద్యాన విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్వహించబడుతుందని వైస్-ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో ప్రధానంగా "వాతావరణ మార్పు,తీవ్రతలు ఉద్యాన పంటలు, వాటి పరాగ సంపర్కాలపై ప్రభావాలుబీ పంట నమూనాతో సహా ప్రభావ అంచనా కోసం పద్ధతులుబీ దుర్బలత్వం అనుసరణ,ఉపశమన వ్యూహాలు.. వాతావరణ స్మార్ట్ ఉద్యానవన పద్ధతులను అవలంబించడంలో సామాజిక-ఆర్థిక పరిమితులు బహుళ వాతావరణ ప్రమాదాలను ఎదుర్కోవడానికి రైతులకు సూచనలు అనే అంశంపై ప్రధానంగా మేథోమదన చర్చలు జరగనున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.విధాన నిర్ణేతలు,వాతావరణ శాస్త్రవేత్తలు, ప్రముఖ శాస్త్రవేత్తలు దేశాలలోని పరిశోధకులు, విద్యావేత్తలు ఐసీఏఆర్,ఐఎండీ అధికారులు, పరిశ్రమ నిపుణులు రైతులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి హాజరై వాతావరణ మార్పుపై తాజా ఫలితాలను,రైతులకు సహాయపడే ఉపశమన వ్యూహాలను ప్రదర్శిస్తారు. ఉద్యాన -వాతావరణ మార్పులలో వివిధ ఆవిష్కరణలపై స్టాల్స్‌తో పాటు, సమావేశంలో ముఖ్యఉపన్యాసం ఆహ్వానించబడిన ప్రసంగాలు మౌఖిక ప్రదర్శనలు పోస్టర్లు ఉంటాయని డాక్టర్ రాజిరెడ్డి చెప్పారు. పర్యావరణ మార్పుల వల్ల భారతదేశంలో వార్షిక వ్యవసాయ నష్టాలు యుఎస్ ఎస్9..10 బిలియన్ల అంచనా.. భారతదేశంతో సహా దక్షిణాసియా ప్రాంతం ముఖ్యంగా కరువులు, వరదలు వేడిగాలులు వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనలకు గురవుతుంది.ఉద్యానవన ఉత్పాదకతను గణనీయంగా దెబ్బతీస్తున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు పండ్ల తోటలో దిగుబడి తగ్గిస్తాయి.ముఖ్యంగా కూరగాయల పంటలలో నీటి ఒత్తిడిని తీవ్రతరం చేస్తాయి.పంట పెరుగుదల, దిగుబడి,నాణ్యతపై వాతావరణ మార్పుల ప్రభావాలపై వివరణాత్మక పరిశోధన అత్యవసరం. ఉద్యానవన పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం,దాని అంచనా పద్దతిపరమైన అంశాలపై, వివిధ వాతావరణ ఒత్తిళ్లకు స్థిరమైన స్థానికంగా అనుకూలీకరించదగిన పరిష్కారాలను రూపొందించడానికి దేశీయ ఆధునిక జ్ఞాన వ్యవస్థలను ఏకీకృతం చేసే స్థితిస్థాపక వ్యవసాయ అవసరమని ఆయన తెలిపారు.ఇటువంటి అంశాలపై జాతీయ సదస్సులో కులంకశంగా నిపుణులు,మేధావులు ప్రణాళికలు,విధానపరమైన నిర్ణయాలపై చర్చలు జరపనున్నట్లు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులకు సన్మానించిన విద్యార్థులు..



**కొల్చారం,సెప్టెంబర్15(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సాయంత్రం ఏడుపాయల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయులు జగదీశ్వర్,రమేష్,శర్మ,జయరాజ్ హాజరయ్యారు.అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనకు మమ్ములను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో బైకరి శ్రీకాంత్,బత్తుల భూలక్ష్మి,లావణ్య, వినయ్ కుమార్, సునీత కళ్యాణి ప్రతిజ్ఞ జ్యోతి వెంకట్ బీరప్ప, మీనాక్షి,వెంకటమ్మ,మహేష్ పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి కాంగ్రెస్ లక్ష్యం..



**కామారెడ్డి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ప్రజల సంక్షేమం రైతుల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ అన్నారు.పిసిసి అధ్యక్షుని పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,కు అభినందనలు తెలిపారు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆమె అన్నారు.రైతు పండించిన పంటకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ఇస్తుందని,ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తుందని ఆమె గుర్తు చేశారు. పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ల సారధ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని ఆమె కోరారు.

## బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చెయ్యండి..

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకారం రమేష్



**మందమర్రి,సెప్టెంబర్15(సూర్యరేఖ)**బీసీ బాలికల వసతి గృహం గత రెండు సంవత్సరాల కాలం క్రితం అనివార్య కారణాల వలన నిర్వహించడం లేదని,బాలికల ఉన్నత విద్యను దృష్టిలో పెట్టుకొని మందమర్రి మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించి విద్యార్థినులకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకారం రమేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయ భవన్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహం గత రెండు సం,క్రితం అనివార్య కారణాల వలన మూసివేశారని తద్వారా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో దూర ప్రాంతాల నుండి వచ్చి చదువు తున్న విద్యార్థినులు హాస్టల్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వసతి గృహం ఏర్పాటు చేసి విద్యార్థినులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సట్ల సంతోష్,పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు చిప్పకూర్తి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ కి కృతజ్ఞతలు ఉద్యోగుల జేఏసి చైర్మన్ గడియారం శ్రీహరి..



**మంచిర్యాల,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు గాను మంచిర్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వందే భారత్ రైలుకు మంచిర్యాలలో హాల్ట్ అయ్యేట్లు కృషి చేసినందుకు టీజీజేఏసీ తరఫున జేఏసి చైర్మన్ గడియారం శ్రీహరి మంత్రికి మొక్క బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ కో చైర్మన్ పొన్న మల్లయ్య,పబ్లిసిటీ సెక్రటరీ జాడి రామ్ కుమార్,కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి, టీఎన్జీవోస్ యూనియన్ బెల్లంపల్లి అధ్యక్షుడు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రాజు, సురేందర్,యూసుఫ్,తదితరులు పాల్గొన్నారు

# ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం ఏరియాలో టార్గెట్ కమిటీ పర్యటన





**మందమర్రి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** 2026-27 ఆర్థిక సంవత్సరానికి మందమర్రి ఏరియా గనుల ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించేందుకు మందమర్రి ఏరియాలో టార్గెట్ కమిటీ పర్యటించారు. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 వరకు మందమర్రిలోని వివిధ గనులు సాదించ వలసిన బొగ్గు ఉత్పత్తి,ఓబి తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుంది. సోమవారం ఏరియాలోని జిఎం కార్యాలయంలోని సమావేశ గది నందు కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్,జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జనరల్ మేనేజర్ కార్పోరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను,బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాదించేందుకు అవసరమయ్యే యంత్రాలు,పని స్థలాలు,పరికరాలు,కావలసిన స్పేర్ పార్ట్,ల గురించి కూడ కమిటీ సభ్యులు కుణ్ణంగా చర్చించారు.అదేవిదంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ,దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం మొదలగు అంశాలపై చర్చించారు.జనరల్ మేనేజర్ కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్,కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఎ. మనోహర్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం లాగానే వచ్చే ఏడాది కూడా మందమర్రి ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ... మందమర్రి ఏరియాలో ఉన్న భూగర్భ ఉపరితల గనులు తమ ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధిస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సాయి బాబు,జనరల్ మేనేజర్ ఉపరితల గనులు సూర్యనారాయణ రాజు,జనరల్ మేనేజర్ భూగర్భగనులు రఘురాంరెడ్డి,జిఎం మార్కెటింగ్ టి. శ్రీనివాస్,ఎస్.ఓ.టు జిఎం విజయప్రసాద్ ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ,కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్,ఎస్.ఈ ఐఈఈడి కిరణ్ కుమార్, ఎస్.ఈ సివిల్ రాము కార్పొరేట్ టార్గెట్ కమిటీ సభ్యులు, డిప్యూటీ జనరల్ మేనేజర్ లు, ప్రాజెక్ట్స్ గ్రూపు గనుల ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు

# ఏఐటియుసి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కార్యాలయం ముందు ధర్నా




**మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచాలి..**
**ఒకే నియోజకవర్గంలో వేరువేరు వేతనాలు..**
**కార్మికులకు వేతనాలు,పెంచకపోతే సమ్మెకు సిద్ధం..**
**ఏఐటీయూసీ జిల్లా ఉపప్రధాన కార్యదర్శి చిరంజీవి**

**నారాయణఖేడ్,సెప్టెంబర్15(సూర్యరేఖ)** నాగల్ గిద్ద మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచడంలో అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కనిపిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ఉపప్రధాన కార్యదర్శి చిరంజీవి అన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనీసం వేతనాలు పెంచే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఒకటే సంస్థలో వేరే కంపెని వాళ్ళు రూ.12వేలు చెల్లిస్తుంటే వీరు రూ.9వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఒకవేళ అధికారులు స్పందించకపోతే రానున్న కాలంలో సమ్మె చేయడానికి సిద్ధపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మిషన్ భగీరథ కార్మికులు నగేష్, శివరాజ్ అశోక్ కాశీనాథ్,శంకరప్ప,మల్లికార్జున్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# లాభాల వాటా చెల్లించాలని జీఎం కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా







**లాభాల ప్రకటనలో సింగరేణి యాజమాన్యం మొండివైఖరి విడనాడాలి..**

**మందమర్రి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** దసరా పండుగా సమిస్తున్న నేపథ్యంలో ఆలస్యం చెయ్యకుండా 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి,కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం ముందర సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ కు వినతి పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు గోపాల్, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ లాభాల ప్రకటనలో సింగరేణి యాజమాన్యం మొండివైఖరి విడనాడి వెంటనే వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జూన్ జూలై నెలల్లో చెల్లించాల్సిన లాభాల వాటాను ఆర్థిక సంవత్సరం నుంచి 5 నెలలు గడిచినప్పటికీ నేటికి చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు.మరో 15 రోజుల్లో దసరా పండుగ ఉన్నందున వెంటనే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించి లాభాల వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 35 శాతం తగ్గకుండా లాభాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.లాభాల వాటా చెల్లింపులో గుర్తింపు సంఘం,ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని,రెండు సంఘాల నిర్లక్ష్యంతోనే యాజమాన్యం లాభాలను ప్రకటించడం లేదని ఆయన మండిపడ్డారు. గుర్తింపు సంఘం స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించినట్టు చెప్పడం కాదని,వెంటనే అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సొంతింటి కళ అమలు చేయాలని,పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లించాలని, సెక్యూరిటీ విభాగంలోని ఖాళీలు భర్తీ చేయాలని, క్లరికల్ పరీక్షను నిర్వహించి యాక్టింగ్ ప్యానెల్ లిస్టు ప్రకారం సెప్టెంబర్ మార్చి నెల వరకు ప్రమోషన్లను ఇవ్వాలని,ట్రాన్స్ఫర్ సర్కిల్ సవరించాలని,సేఫ్టీ ట్రైపార్టీ సమావేశాలకు అన్ని యూనియన్లను ఆహ్వానించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్ అన్ని గనుల సెక్రటరీలు,ఆర్గనైజర్లు,పిట్ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ రెడ్డి..



**కొల్చారం,సెప్టెంబరు15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా చందాపురం మధుసూదన్ రెడ్డి సోమవారం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.ఇంతవరకు చైర్మన్ గా ఉన్న మంద నాగయ్యను తొలగిస్తూ జిల్లా సహకార సంఘం అధికారి కరుణాకర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఉత్తర్వులు మేరకు ఆయన స్థానంలో చైర్మన్ గా చందాపురం మధుసూదన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి...**




**కొల్చారం,సెప్టెంబర్15(సూర్యరేఖ)** సింగూరు నుంచి దిగువకు నీరు విడుదల చేసినందున మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస చారి ఒక ప్రకటనలో తెలిపారు.సింగూర్ ప్రాజెక్టు నుంచి సోమవారం రాత్రి తొమ్మిది గంటలకు సుమారు 40,000 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు,దీంతో మంజీరా ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున మండలంలోని మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగాఉండాలని,మంజీరా నది వైపు వరద ఉధృతితగ్గే వరకు వెళ్లొద్దని ఈ సందర్భంగా కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు.

## మన పురాణాలపై అవగాహనను పెంపొందించాలి..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్15(సూర్యరేఖ)** మన పురాణాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు తెలిపారు. సోమవారం అత్తాపూర్ శ్రీచిన్న అనంతగిరి శివాలయంలో దివ్యగురు శ్రీఆషుతోష్ మహారాజ్ జీ వారి దివ్య మార్గదర్శనంలో "దివ్య జ్యోతి జాగృతి సంస్థాన్" శాస్త్రాలలోని సత్యాన్ని మానవ హృదయంలో అభివ్యక్తం చేశారు.ఆయన అనుగ్రహశిష్యురాలు సాధ్వీ ఆస్థా భారతీ జీ,శ్రీకృష్ణ కథ ద్వారా భక్తిమతి ఆండాళ్ వారి అచంచల ప్రేమలోని గూఢమైన అమూల్య సందేశాలను తెలియజేస్తూ జ్ఞానగంగలో ముంచెత్తారు.భక్తిమతి ఆండాళ్ వారి పవిత్ర వ్యక్తిత్వం మరియు రచనలు,జనకల్యాణానికి తోడ్పడుతూ ఆ పరమాత్మను చేరుకోవడానికి మనల్ని ఉత్తేజితం చేస్తాయి.ప్రేమాభక్తిలో నిండిన గోదా కల్యాణ ఉత్సవం,ఆత్మ,పరమాత్మల ఐక్యానికి జరుపుకునే పండుగకు ప్రతీక.ఇటువంటి ఉత్సవాల వైపు నడిపించే అసాధారణమైన ప్రేమ ప్రారంభం,భగవంతుని లీలలు వినడం ద్వారానే మొదలవుతుంది. కానీ అది దృఢంగా మారేది ఆయన దర్శనం ద్వారా మాత్రమే.సాధ్వీజీ ఈ విషయాన్నీ వివరిస్తు గోరింటాకుల్లో ఎరుపు రంగు అంతర్గతంగా ఉంటుంది.కానీ,కేవలం వాటిని కొమ్మలనుండి కోసిన మాత్రముచే బయటకు వస్తుందా? రాదు!ఆ ఆకులను రుబ్బాలి.తరువాత ఆ రుబ్బిన గోరింటాకుని చేతులకు పెడితేనే అది పండుతుందన్నారు.

# రోడ్డుపై చెత్త వేస్తే జరిమాన తప్పదు







**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి హెచ్చరిక**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్15(సూర్యరేఖ)**రోడ్డుపై చెత్త వేస్తే జరిమాన తప్పదని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం సర్కిల్ పరిధిలోని అరంఘర్,ఉప్పరపల్లి,తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ...దుకాణ యజమానులు చెత్తను రోడ్లపైన పడేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందచేయాలని,రోడ్లపైన చెత్త వేస్తే జరిమాన విధించబడుతుందని స్పష్టం చేశారు. ప్రజలందరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.రోడ్లపై చెత్త వేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలిగించడంతోపాటు ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని అందుకోసం చెత్తను రోడ్లపై పారబోయకుండా చెత్త ఆటోలకు అందజేయాలని ఆయన సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల ఈగలు దోమలు చేరి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.సంపూర్ణ పారిశుద్ధ్యనికి ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి కోరారు.

# ఫించన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**తహసిల్దార్ కార్యాలయం ముట్టడి..**




**మందమర్రి,సెప్టెంబర్15(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వృద్ధాప్య,వితంతు, దివ్యాంగుల,ఒంటరి మహిళల పింఛన్లు పెంచుతామని గత అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో మాట ఇచ్చిన రేవంత్ సర్కార్ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విహెచ్పిఎస్,ఎమ్మార్పీఎస్ నాయకులు వృద్ధులు, వికలాంగులు,వితంతువులు పాల్గొని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్,కు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో దివ్యాంగుల ఫించన్ 4000 నుండి 6 వేలకు పెంచుతామని వృద్ధులకు వితంతువులకు నేత, చేనేత కార్మికులకు ఒంటరి మహిళలకు ఇస్తున్న రెండు వేల పింఛన్ ను నాలుగు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 20 నెలలు కావస్తున్నా రేవంత్ సర్కార్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం మాదిగ,విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్,శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అసంపల్లి శివకుమార్ మాదిగ,పట్టణ అధ్యక్షులు చిలుముల రాజ్ కుమార్ మాదిగ,క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు రాచర్ల నరేష్ మాదిగ,మండల ఉపాధ్యక్షులు ఆసంపల్లి అనిల్ కుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తైదల జంపన్న మాదిగ, మండల కార్యదర్శి అఖిల్ మాదిగ,సీనియర్ నాయకులు అయిందాల సది మాదిగ,రత్నం మొగిలి మాదిగ,వేల్పుల రాజారాం మాదిగ కాంపెల్లి కుమార్ మాదిగ,రేణిగుంట్ల పోచం మాదిగ,పాలనంది జనార్ధన్ మాదిగ,బచ్చలి కిషోర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలను ఉచితంగా అందించడం గొప్ప విషయం

**అంతర్జాతీయ వెంట్రిలాక్విస్ట్ మాజీషియన్ సామ్ గుంటి**




**రాజేంద్రనగర్,సెప్టెంబర్15(సూర్యరేఖ)** ఆరోగ్య సేవలను ఉచితంగా అందించడం గొప్ప విషయమని అంతర్జాతీయ వెంట్రిలాక్విస్ట్ మాజీషియన్ సామ్ గుంటి అన్నారు.జీవితంలో మానవుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే చాలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు.మన ఆరోగ్యం మన చేతులలోనే ఉంటుందన్నారు. వీలైనంత నడక కొద్దిపాటి వ్యాయామం మన శరీరానికి ఎంతో మేలు చేకూరుస్తాయని వివరించారు. ప్రజలను చైతన్యవంతులను చేయడమే కాకుండా,ఖరీదైన వైద్య సేవలను ఉచితముగా అందించడం అభినందనీయం అని ఆయన చైతన్య సంస్థ సేవలను కొనియాడారు.గతంలో కూడా చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ పలు సేవా కార్యక్రమాలకు తాను ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఐతే ఈ క్యాంప్లో అత్యాధునిక వైద్య పరికరాలతో వారు కంటి పరీక్షలను నిర్వహించారని ఆయన తెలియజేశారు.

**సర్వేంద్రియానాం నయనం ప్రధానం...**

కనులు తమ వెలుగును కోల్పోతే జీవితం అంధకారం అవుతుంది.కంటి చూపు తగ్గడం మొదలవ్వడంతోనే మనిషి యొక్క మానసిక స్థితి కృంగడం ప్రారంభమవుతుందన్నారు.కళ్ళను సరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కనుమరుగు అవుతున్న ప్రశాంతమైన పల్లె వాతావరణం,పెరుగుతున్న కాలుష్యం కారణంగా కళ్లను,కంటి చూపును కాపాడుకోవడం కత్తి మీద సవాలుగా మారుతుందన్నారు.చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్సొసైటీ అధ్వర్యంలో బండ్లగూడ,రఘురామనగర్ కాలనీలో జరిగిన వైద్య శిబిరంలో ఉచితముగా కంటి పరీక్షలను నిర్వహించారు.ఈ కాలనీ మాత్రమే కాక సన్ సిటీ బండ్లగూడ బుద్వేల్ కిస్మత్ పూర్ ప్రాంతాలనుండి సుమారు 226 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని,వారిలో కంటి అద్దములు వాడవలసిన అవసరత ఉన్న 176 మందికి కళ్ళద్దాలను కూడా ఉచితముగా అందచేశామని క్యాంప్ ఆర్గనైజర్ కొల్లి శ్యాంబాబు వివరించారు.

## తుంగతుర్తి కంప్యూటర్ ఆపరేటర్ మృతి బాధకరం

**రాయికోడ్ మండలం ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది**





**అందోల్,సెప్టెంబర్15(సూర్య రేఖ)**తుంగతుర్తి మండల కంప్యూటర్ ఆపరేటర్ మరణించడం బాధకరమని రాయికోడ్ మండలం ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది అన్నారు.ఆయన చిత్రపటానికి సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో షరీఫ్,జూనియర్ అసిస్టెంట్ శ్యాం,పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు జహీర్, అనిల్,మహారాజ్,నవీన్,ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించి మౌనంపాటించి సంతాపం తెలిపారు.

## ఫోటోలకు ఫోజులు ఇవ్వడం మానుకోవాలి

**స్కూల్ బాగు చేయాలని కోరుతున్న ప్రజలు**








**అందోల్,సెప్టెంబర్15(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వర్ గ్రామా వాసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ఇంటిముందు గల స్కూల్ గేట్ రోడ్డుపై ఉండటం చూసి గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాకు ఒక ఉన్నత స్థాయిలో చైర్మెన్ పదవిలో వున్నా అంజయ్య ఇంటి ముందు మురుకి కాలువల వాటర్ రోడ్డుపై ప్రవహిస్తూ ఉండటంతో గ్రామంలో విషజ్వరాలు చిన్నపిల్లలకు సైతం రోగాల భారీన పడుతున్నారు.వెంటనే అంజయ్య స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసి స్కూల్ మరమ్మతులు చేయించి గ్రామాన్ని పట్టించుకోవాలని నాయకులు దన్ శెట్టి రాములు కోరారు.

## కోల్కత్తాలో పెన్షనర్ల మహాధర్నాకు విశ్రాంత ఉద్యోగుల సంఘీభావం..



**మందమర్రి,సెప్టెంబర్15(సూర్యరేఖ)**విశ్రాంత బొగ్గుగని ఉద్యోగులకు కరువు బత్యంతో కూడిన పెన్షన్ అమలు చేయాలని,కనీస పెన్షన్ 15 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోల్ కత్తలో నిర్వహిస్తున్న మహాధర్నాకు ఏరియా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు మద్దతుగా ధర్నా చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల సమర్పించి మహాధర్నాకు సంఘీభావంగా ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సింగరేణి పెన్షనర్స్ మాట్లాడుతూ...2017లో పదవీ విరమణ పొందిన కార్మికులకు గ్రాట్యుటీ 20 లక్షలు అధికారులకు ఇచ్చిన విధంగానే మాకు కూడ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సౌకర్యం కోసం అమలు చేస్తున్న సిపిఆర్ఎంఎస్ కార్డు 25 లక్షలు ఇవ్వాలని,రిటైర్డ్ కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు రామ్ రవీందర్, రేణిగుంట కొమురయ్య,మాడగొని శంకర్,బొలిశెట్టి రాజయ్య, అన్నం మదనయ్య,దాసరి ఎల్లారం,దాసరి శంకర్, రామటేంకి సమ్మయ్య,కలవల లచ్చన్న,జి. రామచందర్,పుప్పాల రవి, తదితరులు పాల్గొన్నారు.




## డైలామాకు చెక్.. సుధీర్ బాబు జటాధర థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకడు సుధీర్ బాబు ఈ టాలెంటెడ్ యాక్టర్ ఈ సారి రూటు మార్చి సరికొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. సుధీర్ బాబు నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ తెలుగు, హిందీ బైలింగ్యువల్ సినిమాగా వస్తోంది. కాగా మేకర్స్ ఎన్నో రోజులుగా విడుదలపై నెలకొన్న డైలామాకు తెరదించారు. ఈ మూవీని నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ కూడా త్వరలో మొదలు కానున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషిస్తోంది. సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయని తెలిసిందే. దీంతో తన ఆశలన్నీ జటాధర సినిమాపైనే పెట్టుకున్నాడు. మరి ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ సుధీర్‌బాబుకు ఎంతలా కలిసొస్తుందో చూడాలి.



## రామ్ చరణ్ పెద్ది సినిమాపై క్రేజీ అప్‌డేట్.. దసరాకి మెగా ట్రీట్ ప్లాన్ చేస్తున్న మేకర్స్

'గేమ్ ఛేంజర్' సినిమాతో ఈ ఏడాది పెద్దగా ఆకట్టుకోలేని రామ్‌చరణ్ ఇప్పుడు తన నెక్ట్స్ సినిమాతో మళ్ళీ మాస్‌ను ఉర్రూతలూగించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చరణ్ 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇది ఒక విలేజ్ స్పోర్ట్స్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను సతీష్ కిలారు వృద్ది సినిమాస్ బ్యానర్‌పై, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు.ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది.రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక కర్ణాటకలోని మైసూరు ప్రాంతంలో వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో తెరకెక్కిన ఈ పాట సినిమాకే హైలైట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026, మార్చి 27న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయాలని టీమ్ ప్లాన్ చేసింది. కాగా, దసరా పండుగ సందర్భంగా 'పెద్ది' నుంచి ఓ మ్యూజికల్ సింగిల్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే రామ్‌చరణ్ ఆ పాటను విన్నట్టు, అది అద్భుతంగా ఉందని మెచ్చుకున్నట్టు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా రామ్‌చరణ్ క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. కొంతమంది అంతర్జాతీయ క్రికెటర్లు కూడా దానిని రీ-క్రియేట్ చేయడంతో, సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది. మరోవైపు దసరా సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి తన కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించనున్నట్టు సమాచారం. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం 'వాల్తేరు వీరయ్య' తరువాత వారి రెండో కాంబో కావడం విశేషం. దీంతో దసరాకి తండ్రి, కొడుకులిద్దరూ మెగా ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నట్టు గాసిప్ ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రామ్‌చరణ్ అభిమానులు 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తరువాత ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. సుకుమార్ శిష్యుడు డైరెక్ట్ చేస్తుండటం, కథలో విలేజ్ బ్యాక్‌డ్రాప్, క్రికెట్, రివెంజ్ అంశాలు ఉండటంతో పాటు, ఏఆర్ రెహమాన్ సంగీతం మేజర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.

## దుల్కర్ సల్మాన్ DQ 41లో బాహుబలి స్టార్.. ఇంతకీ పాత్ర ఏంటో మరి..?



మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ఇటీవలే కొత్త తెలుగు సినిమాను ప్రకటించాడని తెలిసిందే. DQ41 (వర్కింగ్ టైటిల్)తో వస్తోన్న ఈ సినిమాను టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు మేకర్స్. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. బాహుబలి స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. రమ్యకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటించారు. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీతో రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం DQ41 షూటింగ్ దశలో ఉంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ ఇటీవలే విడుదలైన లోక చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. కాగా ఈ బ్యానర్‌లో ప్రస్తుతం నాని నటిస్తోన్న ది ప్యారడైస్ కూడా ఉంది.



## తేజ సజ్జా లైనప్ మాములుగా లేదుగా.. మిరాయ్ సక్సెస్ తర్వాత మరింత దూకుడు పెంచాడుగా..!

ఎయంగ్ హీరో తేజ సజ్జా నటించిన తాజా పాన్ ఇండియా చిత్రం 'మిరాయ్' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. రేట్లు పెంచకుండానే, ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు, రెండో రోజు రూ.28.40 కోట్లు వసూలు చేసి, రెండు రోజుల్లోనే రూ.55.60 కోట్ల క్లబ్‌లోకి దూసుకెళ్లింది. స్టార్ హీరోలు సాధించలేని రేంజ్‌లో ఓ యంగ్ హీరో సినిమా ఇలాంటి కలెక్షన్స్ సాధించడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఇక తేజ సజ్జా 'హనుమాన్'తో పాన్ ఇండియా రేంజ్‌ను టచ్ చేసి, రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'మిరాయ్'తో ఆ రికార్డుల్ని తిరగరాయాలని భావిస్తున్నాడు. ఓవర్సీస్‌లోనూ ఈ చిత్రం దుమ్మురేపుతోంది. అమెరికాలో మిలియన్ డాలర్ క్లబ్‌లో చేరింది. అక్కడ థియేటర్ల సంఖ్య కూడా పెంచుతున్నారు. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం, ఈ వీకెండ్ ముగిసేలోపు %వి%1.5 మిలియన్ మార్క్ దాటే ఛాన్స్ ఉంది. ఈ సినిమా థియేట్రికల్ రైట్స్‌ను సాధారణ ధరలకే అమ్మిన నిర్మాతలు, నాన్ థియేట్రికల్ హక్కుల ద్వారానే రూ.20 కోట్లకు పైగా లాభాలు ఆర్జించారు. దీంతో బ్రేక్ ఈవెన్ టార్గెట్ బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఎవరూ టెన్షన్ పడాల్సిన పరిస్థితి లేదు. ఏపి, తెలంగాణలో సోమ, మంగళవారాల్లోనే బ్రేక్ ఈవెన్ దాటేసి లాభాల్లోకి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. రెండు వరుస బ్లాక్‌బస్టర్లతో (హనుమాన్, మిరాయ్) తేజ సజ్జా క్రేజ్ భారీగా పెరిగిపోయింది. ప్రస్తుతం తన నెక్ట్స్ ప్రాజెక్టులపై పూర్తి దృష్టి పెట్టాడు. 'జాంబీ రెడ్డి 2' కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తేజ, 'మిరాయ్ 2' కూడా చేయనున్నాడు. ఈ మూవీ స్క్రిప్ట్ పనులు ప్రారంభమయ్యాయి ఈ రెండు పూర్తైన తర్వాత 'జై హనుమాన్' అనే భారీ ప్రాజెక్ట్‌లో నటించనున్నట్లు సమాచారం. లవ్ స్టోరీలు, రొమాంటిక్ డ్రామాల్ని పక్కనబెట్టి, తేజ ఫాంటసీ, అడ్వెంచర్, డివోషనల్ థీమ్‌లపై దృష్టి పెట్టడం ఫిల్మ్ నగర్‌లో చర్చనీయాంశంగా మారింది. కొత్త హీరోగా తన మార్క్‌ను ప్రూవ్ చేసుకున్న తేజ సజ్జా, ఇప్పుడు స్టార్ స్టేటస్ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాడు.

## అందరూ గలీజ్ అయిపోయారు.. కమిట్‌మెంట్స్ అడిగారు, డిప్రెషన్..



డ్యాన్సర్‌గా గుర్తింపు తెచ్చుకున్న నైనిక అనసురు (%చీఱఅఱఅఎఱ ూఅఖుంబతీబ%) తెలుగు బిగ్‌బాస్ ఎనిమిదో సీజన్‌లోనూ పాల్గొంది. టాస్కుల్లో బాగానే పర్ఫామ్ చేసినప్పటికీ ఫినాలే వరకు వెళ్లలేకపోయింది. కవర్ సాంగ్స్‌తో అలరిస్తున్న ఈ బ్యూటీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాలను, కెరీర్‌లో అనుభవించిన బాధలను పంచుకుంది. నైనిక మాట్లాడుతూ.. 'ఢీ షో చేస్తున్న సమయంలోనే నేను డిప్రెషన్‌కు గురయ్యాను. నా ఫ్యామిలీతో సహా ఎవరూ నా ఫీలింగ్స్ అర్థం చేసుకోలేదని బాధపడ్డాను. ఇంట్లోవాళ్లు పాతకాలం మనుషుల్లా ఆలోచించేవారు. వేధింపులను కూడా కొంతవరకు భరించాలన్నట్లుగా చెప్పేవారు. కానీ, అది నా వల్ల కాదు. ఎవర్నీ ఏమీ అనలేక, ఏం చేయలేక పది మంది ముందు నన్ను నేనే తిట్టుకుని ఏడ్చేదాన్ని. ఎందుకిలా అయిపోతున్నానో అర్థం కాలేదు. చనిపోయేందుకు ప్రయత్నించాను. దాదాపు ఏడాదిపాటు బాధపడుతూ నా జీవితాన్ని వృథా చేసుకున్నాను. కానీ, దానివల్లే నన్ను నేను ఎంత ప్రేమించుకోవాలో తెలిసొచ్చింది. ఇకపోతే ఇండస్ట్రీలో అందరూ నిలదొక్కుకోలేరు. నిజాయితీగా మాట్లాడాలంటే నాకు ఓ కూతురుంటే తనను ఈ ఇండస్ట్రీకి అస్సలు పంపించను. వద్దని చెప్పేస్తా! ఇండస్ట్రీలో చాలా చీకటికోణాలున్నాయి. అవన్నీ ఇప్పుడు సర్వసాధారణమైపోయాయి. కాస్టింగ్ కౌచ్‌లాంటివి ఫేస్ చేశాను. కొందరు డైరెక్ట్‌గా కాల్ చేసి మరీ అడుగుతుంటారు. సినిమా ఆఫర్లు ఇచ్చి కమిట్‌మెంట్స్ అడిగారు. అందరూ గలీజ్ అయిపోయారు. ఈ మధ్య నాకు ఓ రియల్ ఎస్టేట్ గ్రూప్ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. బ్రాండ్ ప్రమోషన్ కోసం అనుకున్నా.. కాదు, పర్సనల్ అన్నారు. ఆయనేమంటున్నారో అర్థం కాకపోయినా డీల్ ఏంటో చెప్పండి అన్నాను. అందుకతడు.. మీ గురించి బయట ఓ ప్రచారం జరుగుతోంది. మీకు ఓ రేట్ ఫిక్స్ చేస్తున్నారు. మీ ఫోటోలతో పాటే ఆ రేట్స్ కూడా సర్క్యులేట్ చేస్తున్నారు అన్నాడు. దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు.. ఈ ఇండస్ట్రీ ఎంతో దరిద్రంగా తయారైందనేది! అని నైనిక బాధపడింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,